GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 10-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ఉపాధ్యాయుడా లేక కబ్జాకారుడా...?

- కోర్టు పరిధిలో ఉన్న భూమిలో అక్రమ నిర్మాణాలు
- అడ్డుకుంటే దాడులు, అడ్డగోలు కేసులు
- రౌడీ షీటర్ అండతో రెచ్చిపోతున్న ఉపాధ్యాయుడు

2లో

పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఒక వ్యక్తి రౌడీ షీటర్ అండాతో భూకబ్జాలకు పాల్పడుతున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ రంగశాయిపేట ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా గల టీచర్స్ కాలనీలో కోర్టు పరిధిలో ఉన్న భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ అడ్డుకుంటే దాడులకు సైతం పాల్పడుతున్నాడు స్థానిక ఉపాధ్యాయుడు. బాధితుడికి 144ఎబి లో మూడు ఎకరాల పన్నెండు గుంటల భూమి ఉంది అందులో అవసరం నిమ్మితం గతంలో రెండు ఎకరాల భూమిని విక్రయించడం జరిగింది.



# ప్రమాదవశాత్తు కాలిపోయిన రేకుల షెడ్డు

2లో



# హలో మాల... చలో ఢిల్లీ

- పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలి...
- రోస్టర్ జీవో నెంబర్ 99, జీవో నెంబర్ 29 లను పునః సమీక్షించాలి...
- ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలి....
- రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం...
- జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు... తోటమల్ల రమణమూర్తి.

5లో

# అంగన్వాడీ లో ఎక్స్‌పెయిరీ అయిన మిల్లెట్స్ పంపిణీ

✦ పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన

**ఆసిఫాబాద్ (క్రైమ్ మిర్రర్):** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కసాబ్ వాడి అంగన్వాడీ కేంద్రం లో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ తరపున పంపిణీ చేసిన మిల్లెట్స్ (ధాన్యాలు) పై వివాదం చెలరేగింది. స్థానిక తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం, పంచిన మిల్లెట్స్ ప్యాకెట్లపై ఉన్న ఎక్స్‌పెయిరీ తేదీ 07-11-2025 కాగా,09-11-2025, అంటే రెండు రోజుల క్రితం మిల్లెట్స్ గడువు ముగిసినట్లు తేలింది. ఈ విషయం బయటపడటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇందిరమ్మ అమృతమా? లేక ఇందిరమ్మ విషమా?" అంటూ వారు ప్రశ్నించారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని వారు విమర్శించారు. అయితే అంగన్వాడీ సిబ్బంది తమ వాదనలో, మాకు ప్రభుత్వం నుంచి ఏ వస్తువులు వస్తాయో అవే మేము పిల్లలకు పంచుతున్నాం. వాటి గడువు తేది గురించి మేము పరిశీలించలేదని" తెలిపారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, పరిశీలన చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




పిల్లల ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకుండా ఉండేందుకు వైద్య శాఖ సిబ్బందిని తక్షణం పరీక్షలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అధికారులకు 2023-24 ఆర్థిక సంవత్సరాలకు రావాల్సిన పీఆర్పీబకాయిలను వెంటనే చెల్లించాలి

**ఎస్టిపిపి అధికారుల సంఘం అధ్యక్షులు డి పంతులా**

**సీఎండి బాలరామ్ కు వినతిపత్రం**

**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్):** సింగరేణి అధికారులకు 2023-24 ఆర్థిక సంవత్సరాలకు రావాల్సిన పీఆర్పీ బకాయిలను వెంటనే చెల్లించాలన సంస్థ సీఎండీ ఎన్. బలరాం కు ఎస్టిపిపి అధికారుల సంఘం అధ్యక్షులు డి పంతులా, ఇతర అధికారులు వినతిపత్రం ఇచ్చారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను ఆకస్మికంగా సందర్శనకు వచ్చిన శ్రీ ఎన్ బలరాం ను కలిసి వేడుకున్నారు. సింగరేణి సంస్థ సీఎండీ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఉద్యోగులకు, కాంట్రాక్టు వర్కర్ లకు అనేక సంక్షేమ కార్యక్రమాలను సీఎండి చేపట్టారు. వాటిలో ఉద్యోగులకు ఒక కోటి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. అలాగే ఉద్యోగులకు వారి డిపెండెంట్ లకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే లక్ష్యంతో హైదరాబాదులో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు, అలాగే కాంట్రాక్టు కార్మికులకు 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం, స్పెషల్ ఇన్సెంటివ్ అందించడం, ఈఎస్ఐ పథకం అమలు చేయడం జరుగుతుంది. అలాగే పవర్ ప్లాంట్ ఉద్యోగుల పిల్లల కోసం సీబీఎస్సీ పాఠశాల ఏర్పాటుకు కృషి చేశారు. ఇటీవల సిబిఎస్సీ పాఠశాల అనుమతి లభించింది దానిని వచ్చే సంవత్సరం నుంచి ప్రారంభం చనున్నారు. అలాగే అధికారుల సమస్యలపై కూడా సీఎండి సానుకూలంగా స్పందించి అధికారులకు చెల్లించాల్సిన పిఆర్పి గురించి మంచి నిర్ణయం త్వరలో తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఎస్టిపిపి అధికారుల సంఘం అధ్యక్షులు డి పంతులా, అధికారులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఎంఒఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతులా మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం అధికారులకు 2022-23 మరియు 2023-24 ఆర్థిక సంవత్సరాలకు రావాల్సిన పీఆర్పీబకాయిలను వెంటనే చెల్లించాలని కోరమన్నారు. అలాగే 2007 నుంచి 2014 వరకు పెండింగ్ లో ఉన్న సింగరేణి అధికారుల పీఆర్పీ బకాయిలను చెల్లించాలని హై కోర్టు తీర్పు ఇచ్చిందని, వాటిని కూడా త్వరగా చెల్లించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో సింగరేణి కార్మికుల పిల్లలు ఐఐటి / ఐఐఎం లో సీటు పొందితే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం, ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతున్నదని, కానీ అధికారుల పిల్లలకు అలా ఇవ్వడం లేదన్నారు. కాబట్టి ఇక నుంచి అధికారుల పిల్లలు ఐఐటి / ఐఐఎం లో సీటు పొందితే వారికి కూడా ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ సౌకర్యంలను కల్పించాలన్నారు. అధికారులందరూ తమకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి 100 శాతం కృషి చేస్తున్నారని, పి ఆర్ పి విషయంలో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకున్నట్లయితే వారు నూతన ఉత్సాహంతో మరింతగా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం అధికారుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో జిఎం ఎస్టిపిపి శ్రీ ఎం నరసింహారావు,, జీఎం(పిసిఎస్) అండ్ (ఓ%డ%ఎం) మదన్మోహన్, కార్యవర్గ సభ్యులు సిఎంఒఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతులా, సెక్రటరీ సంతోష్ కుమార్ , వైస్ ప్రెసిడెంట్1 జనగామ శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్2 అప్పారావు, శ్రీ కేవి శ్రీనివాస్ , శ్రీ రమేష్ , జాయింట్ సెక్రటరీ శ్రీమతి శ్యామల, మోబిన్ , ఠాకూర్ మోహన్ సింగ్, బి శంకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు కాలిపోయిన రేకుల షెడ్డు

**గుండాల (క్రైమ్ మిర్రర్):** ప్రమాదవశాత్తు నిప్పంటుకొని రేకుల షెడ్డు ఫర్నిచర్ దగ్ధమైన సంఘటన గుండాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి గుండాల మండల కేంద్రానికి చెందిన కార్పెంటర్ పనిచేసుకుంటున్న నాగలి వెంకన్న తన రేకుల షెడ్డు తో పాటు కార్పెంటర్ సంబంధించిన మిషన్ మోటర్ ఫర్నిచర్ కాళీ బూడిద అయ్యాయి ఆస్తి విలువ మూడు లక్షల నుండి 5 లక్షల ఉంటుందని మిషన్ తో పాటు ఫర్నిచర్ నగదు 50 వేలు కాలిపోయినట్లు సమాచారం వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం కావడంతో తను చర్చికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు ని పట్టుకొని ఇల్లు కాలుతుండగా తమకు సమాచారాన్ని ఇవ్వడంతో తను చర్చి నుండి ఇంటికి వచ్చేవుల్లోగా ఇంట్లో ఉన్న ఫర్నిచర్ నగదు మిషన్ మోటర్ ఫర్నిచర్ బట్టలు ముని దగ్ధమయాయని నాగెల్లి వెంకన్న తెలిపారు అక్కడి చేరుకున్న స్థానికులు మంటలను ఆర్పే లోగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తుంది బాధితున్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు

# ఉపాధ్యాయుడా లేక కబ్జాకారుడా?



**క్రైమ్ మిర్రర్, రంగశాయిపేట, వరంగల్:** స్థానికంగా ఉంటున్న ఒక రౌడీ షీటర్ మాధురి చీరాలు అనే వ్యక్తి 144సి లో ఎకరం భూమి ని కొనుగోలు చేసి 4000 గజాలను 8000 గజాలుగా సృష్టించి 8400 గజాల భూమిని విక్రయించడం జరిగింది, దీనిపై భాధితుడైనా కోల సత్యనారాయణ మరియూ కోల సూర్యనారాయణ పై మహేశ్వర్ నాయక్ 2021 సంవత్సరంలో కేస్ పెట్టడు ఓఎస్ నంబర్ 1460/ 2021. అప్పటినుంచి కోర్టు పరిధిలో ఉన్న భూమిలోపై కన్నేసిన మహేశ్వర్ నాయక్ కోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టి అక్రమ నిర్మాణాలు చేపడుతూ వస్తున్నాడు. అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న కోల కార్తిక్ సోదరుడు కోల వరుణ్ పై విచక్షణ రహితంగా దాడులు చేసి వారి కుటుంబ సభ్యులను సైతం తీవ్ర పదజాలంతో దూషిస్తూ వారిని మానసిక క్షోభకు గురి చేస్తున్నాడు. రౌడీ షీటర్ అండతో రెచ్చిపోతున్న ఉపాధ్యాయుడు మహేశ్వర్ నాయక్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కానీ మహేశ్వర్ నాయక్ అనే వ్యక్తి కోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టి అక్రమ నిర్మాణాలు చేపడుతూ అడ్డుకున్న బాధితులపై దాడులు చేస్తూ తన పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తున్నాడు. దీనిపైన పూర్తి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని అలాగే అక్రమ నిర్మాణాలు చేపడుతూ దాడులకు పాల్పడుతున్న మహేశ్వర్ నాయక్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కడెం,(క్రైమ్ మిర్రర్):** మండలం లోని లింగాపూర్ గ్రామం జడ్పి హెచ్ ఎస్ పాఠ శాల 2010-2011 సంవత్సరం పూర్వ విద్యార్థులు 15 సంవ త్సరాల తర్వాత ఒక దగ్గర కు చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. ఈ సందర్భంగా తమకు విద్యనేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాల ను నెమరు వేసుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత ఆత్మీ య సమ్మేళన నిర్వహించుకుని, ఇలా కలవడం చాలా ఆనందంగా ఉందని పూర్వ వి ద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# కోడంగల్ ప్రభుత్వ హాస్పిటల్, హాస్టళ్లలో దోబీ పోస్టులు రిక్రూట్మెంట్ చేయాలన్న గోపి రజక

- అధునాతన దోబీ ఘాట్ ను నిర్మించాలన్న అశోక్
- నిరుపేద రజక కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి- వెంకటయ్య



**కోడంగల్, నవంబర్ 09(క్రైమ్ మిర్రర్):** కోడంగల్ పట్టణ కేంద్రంలో అధునాతనమైన హంగులతో ప్రభుత్వ హాస్పిటల్ , గురుకుల పాఠశాలలు ఇంజనీరింగ్ కళాశాల మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక. వికారాబాద్ జిల్లా కోడంగల్ పట్టణంలో ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 220 పడకల ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారు ఇప్పుడు ఉన్న ధోబీలతో పాటు నూతన దోబీ పోస్టులు రిక్రూట్మెంట్ చేయాలని అదేవిధంగా అధునాతన దోబీ ఘాట్ కోసం ఎకర భూమి కేటాయించి ఉతికే కాంట్రాక్టు రజకులకు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని కోరారు. త్వరలో దోబీ కాంట్రాక్టు, దోబీ ఉద్యోగుల రిక్రూట్మెంట్ , అధునాతన దోబీ ఘాట్ కోసం ముఖ్యమంత్రిని కలిసి సమగ్రమైన సమాచారాన్ని వారికి అందిస్తామని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి. అశోక్ అన్నారు. కోడంగల్ నియోజకవర్గంలో చాలా మంది రజక కులస్తులు నిరుపేదలు ఉన్నారని వారికి జీవనోపాధి లేక మహానగరాలకు వలసపోతున్నారు అలాంటి వారిని గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీఎంను జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వెంకటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలప్ప , దౌల్తాబాద్ వెంకటయ్య, జిల్లా నాయకులు సుందరప్ప,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు అన్నారం వెంకటేష్, జిల్లా యూత్ నాయకులు గొటికె నగేష్,బొంరాస్ పేట్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మండల నాయకులు టెంట్ శ్రీనివాస్,చిన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్య పట్ల ఆసక్తి ఉన్న వారికి ఓపెన్ స్కూల్ సువర్ణ అవకాశం

- అడ్మిషన్లను పొందినవారు తప్పనిసరిగా తరగతులకు హాజరు కావాలి
- రాష్ట్ర ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి






**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** విద్య పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు ఓపెన్ స్కూల్ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యావంతులు కావాలని.. ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్ పొందిన వారు విధిగా ప్రతి రెండో శనివారం, ఆదివారం తరగతులకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ యం. సోమిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ల లో బోధన ప్రక్రియలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓపెన్ స్కూల్ బోధనా తరగతులను పరిశీలించారు. ఓపెన్ స్కూల్ సెంటర్లలో విద్యార్థుల నమోదు, హాజరు వివరాలను పరిశీలించారు. రెండవ శనివారం, ఆదివారం నిర్వహించే తరగతులకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని ఓపెన్ స్కూల్ సెంటర్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%లె% తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానంలో పది, ఇంటర్మీడియట్ కోర్సులను విజయవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ విద్యాపీఠం జారీ చేసే సర్టిఫికెట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందియుండి, ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలు పొందుటకు అర్హత కలిగి ఉంటుందన్నారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆయా సెంటర్లలో ప్రణాళికబద్ధంగా తరగతులు నిర్వహించాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ మండలాల్లో 18 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో 403 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ లో 996 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ తరగతులపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులు తరగతులకు 100% హాజరయ్యేలా కృషి చేయాలని కోఆర్డినేటర్ లను ఆదేశించారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారు అన్ని పోటీ పరీక్షలు వ్రాయడానికి అర్హులని తెలిపారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్షలు వ్రాసే అవకాశం ఉందన్నారు. చదువు మధ్యలో ఆపేసిన వారికి ఇదొక సువర్ణ అవకాశం అని ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివ ప్రసాద్, ఆయా సెంటర్ల అధ్యాపకులు రవి ప్రకాష్, తిరుపతయ్య, అహ్మద్, యాదగిరి బాలరాజు తదితరులు ఉన్నారు.

# గందోత్సవంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని సుభాష్ నగర్ లో శనివారం రాత్రి మదర్శ వలియా గందోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నో సంవత్సరాలుగా ఎంతో పవిత్రంగా ఈ గందోత్సవం చేస్తున్న కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి పట్టణ ప్రజలపై మదర్శ వాలియా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

- రూ. 6కోట్లు సొంత నిధులతో ఆలయ నిర్మాణం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మహబూబ్ నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలం, చౌదర్పల్లి గ్రామంలో రూ.6 కోట్ల సొంత ఖర్చుతో రాతితో నిర్మిస్తున్న బలభీమాంజనేయ స్వామి దేవాలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదివారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తదనంతరం, ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎంతో చరిత్ర కలిగిన తన ఇష్టదైవం బలభీమాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణం చేసే అవకాశం తనకు రావడం భగవంతుడు తనకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని, తనకు ఎంతో ఇష్టమైన స్వామి వారి ఆలయ నిర్మాణం కొన్ని తరాలకు కూడా చెక్కుచెదరని గొప్ప నిర్మాణంగా ఉండాలనే ఉద్దేశంతో రూ.6 కోట్లతో పూర్తి రాతి కట్టడంగా మహాబలిపురం కృష్ణశిలతో నిర్మిస్తున్నానని తెలిపారు. దేవాలయాలను పరిరక్షించుకుంటూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అని, ఎంతో చరిత్ర కల్గిన బలభీమాంజనేయ స్వామి వారికి ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని, చుట్టూ పరిసర గ్రామాల ప్రజలందరూ పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారికి సేవ చేసుకుంటారని చెప్పారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంట ముకుంద, చెన్నయ్య, చంద్రయ్య, గణేష్, వెంకటయ్య, ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, రఘు, యూసఫ్ బాబా, గణేష్, రమేష్ నాయక్, కొండల్ యాదవ్, శేఖర్, శ్రీను, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు..

# ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాల పై అవగాహన: మద్దూరు SI విజయ్ కుమార్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 9 (క్రైమ్ మిర్రర్):** మద్దూరు టౌన్ లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, వాహన పత్రాలు, హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని సూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల ప్రాణ భద్రత మనందరి బాధ్యత అని ఆటో డ్రైవర్లు ఎల్లప్పుడూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని చిన్న పాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుంది అని తెలిపారు. అదేవిధంగా ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను, కూలీలను ఎక్కించికోరాదని అలాగే ప్రయాణికులతో మర్యాదపూర్వక ప్రవర్తన, చట్ట ఉల్లంఘనలకు పాల్పడరాదని సూచించారు. రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.





## సత్తయ్య గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కంచర్ల కృష్ణా రెడ్డి

**చిట్యాల(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని ఎలికట్ట గ్రామ మాజీ సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య గౌడ్, గత సంవత్సరం నవంబర్ 8న అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఆయన జ్ఞాపకార్థం ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని, ఆయన వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కంచర్ల కృష్ణారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య గౌడ్, గ్రామానికి వివిధ పార్టీలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, మాజీ సర్పంచ్ లు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన:

**రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి**

**కోదాడ నవంబర్ 09 క్రైమ్ మిర్రర్:** కోదాడ: కోదాడ మండల పరిధిలో నల్లబండ గూడెం గ్రామంలో రామాపురం ఎక్స్ రోడ్ నందు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఆదివారం ప్రజలకు సందేశాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరమని, ప్రజలు వీటికి దూరంగా ఉండాలని కోరారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ పాల్గొని గంజాయి డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల కలిగే అనర్థాలను విచిత్ర వేష ధారణతో వివరించారు. ఈ సందర్భంగా నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అని నినాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మల్లయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టాలి...**

**డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ**



**చౌటుప్పల్. నవంబర్ 09. క్రైమ్ మిర్రర్:** స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పరిశ్రమల ద్వారా వచ్చే కాలుష్యాన్ని అరికట్టాలని డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం, పంతంగి గ్రామంలో డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణను గ్రామ అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ... స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి యువతకు సహకరించాలని అన్నారు. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను మూసివేయాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నియమాలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. పరిశ్రమల కాలుష్యం వల్ల పంటలు, మూగా జీవాలు, ప్రజలు జీవించే పరిస్థితి లేదని అన్నారు. డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుద్దేటి సుజిత్, మండల నాయకులు రొడ్డ శివకుమార్, బోయ పృథ్వీ రాజ్,బోయ నాగేష్, బండి వెంకటేష్ ,రొడ్డ శంకర్, రొడ్డ పాపయ్య,బర్రె సంతోష్,మహ్మద్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలు

**పట్టించుకోని విద్యాధికారులు**

**చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ డిమాండ్**



**పరిగి (క్రైమ్ మిర్రర్) :** పరిగి పట్టణ కేంద్రంలో ఉన్న కార్పొరేట్ పాఠశాలలు గాన్సాలో,బ్రిలియంట్, న్యూ బ్రిలియంట్, నవభారతి , సంకల్ప్ మరియు వంటి ప్రైవేట్ పాఠశాలలు ఆదివారం సెలవు ఉన్న రోజు కూడా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల పై అధిక భారం మోపుతూ విద్యార్థులను మానసికంగా వేదనకు గురి చేస్తున్నారు. అని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ డిమాండ్ చేశారు. స్థానిక ఎంఈఓ విద్యాధికారుల కి విషయం తెలియదా లేక తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నార ఇష్టానుసారంగా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై విద్యాధికారుల పర్యవేక్షణ కొరవడింది ,ఎస్ఎఫ్ఐ, భారత విద్యార్థి ఫెడరేషన్ గా ఈరోజు ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న సంకల్ప్ , గోన్సాలో,బ్రిలియంట్, న్యూ బ్రిలియంట్, నవభారతి, పాఠశాలలోని విద్యార్థులను ఇంటికి పంపించడం జరిగింది. డీఈవో ఎంఈఓ లు వెంటనే స్పందించి ఆదివారం తరగతులు నిర్వహిస్తూ ఇష్టానుసారంగా వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు శివ శంకర్, ఖలీమ్,అర్జున్, కన్నా,ప్రవీణ్,రాము, విక్కి,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలో అగ్రగామి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్

**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు**




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడంలో అగ్రభాగాన నిలిచే సామాజిక సంస్థ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు అన్నారు. ఆదివారం వనస్థలిపురం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన డిస్ట్రిక్ వి 102 ఏ రీజియన్ 2 శ్రీశైల భ్రమరాంబిక సేవ పురస్కార వైభవం సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రీజియన్ పరిధిలోని వాసవి క్లబ్ల ద్వారా చేపట్టిన సామాజిక సేవలను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో సేవలను అందించడం గొప్ప విషయం అన్నారు. సేవలతోనే సార్థకత లభిస్తుందని రమేష్ బాబు చెప్పారు. సామాజిక సేవ బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని తోటి వారికి సహాయం అందించే గుణంతో మెలగాలని రమేష్ బాబు కోరారు. వాసవి క్లబ్ ఐఈసి ఆఫీసర్ మాట్లాడుతూ సేవలకు వన్నె తెచ్చేది వాసవి క్లబ్ లు మాత్రమే అన్నారు. వి108 ఎలెక్ట్ గవర్నర్ కల్మీచర్ల రమేష్, 102ఏ గవర్నర్ అల్లాడి పరమేశ్, అబ్జర్వర్ నవీన్, కొత్త మాసు రమేష్ , ఉప్పల శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ మద్ది శివ నాగేశ్వరరావు, సరస్వతి రీజియన్ పరిధిలోని వాసవి క్ల బ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయంలో రమేష్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేవాలయ భూముల అన్యాకాంతం పై సీపీఐ రాజీ లేని పోరాటం.

- మునిసిపల్ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారు.
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు సిపిఐ
- మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు.





**కోదాడ నవంబర్ 09 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ : దేవాలయ భూముల అన్యాక్రాంతం పై సిపిఐ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ,కమ్యూనిస్టు పార్టీ కోదాడ, మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు , కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని కోదాడ ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న అమరావతి తమరబండపాలెం బాలాజీ దేవాలయ భూమిలో అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్న స్థలాన్ని మీడియా ముందు పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. పూర్వీకుల నుండి అమరావతి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రెండు ఎకరాల 13 కుంటలు, తమ్మర బండ పాలెం, బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రెండు ఎకరాల 16 గుంటల భూమి ఉందన్నారు కాగా గత కొన్నేళ్ల క్రితం ఆక్రమణలకు గురి అయితే సిపిఐ పక్షాన పోరాడి ఆ దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడామన్నారు. కాగా ఇటీవల ఓ వ్యక్తి అమరావతి లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టారన్నారు. ఆలయ భూమిలో మున్సిపల్ అధికారులు ఇంటి నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారనీ ప్రశ్నించారు. లక్షల రూపాయల విలువ చేసే ఆలయ భూములను ప్రభుత్వం అన్యాక్రాంతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోయే రోజుల్లో సిపిఐ పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఆలయ భూములు పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# హలో మాల... చలో ఢిల్లీ



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 09:** శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 29 లను పునః సమీక్షించాలని జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి డిమాండ్ చేశారు.రాజ్యాంగపరమైన హక్కుల సాధన కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఢిల్లీలో రాజ్యాంగ హక్కుల సాధన సభ నిర్వహించనున్న నేపథ్యంలో ఆదివారం జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్ ఛార్జ్ చిట్టిమల్ల సమ్మయ్య, సూచనల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు నేతృత్వంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు సెనగ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని, దళితులపై దాడులు అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని,ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 15 శాతం నుండి 20 శాతానికి పెంచాలని,శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెంబర్ 99, జీవో నెంబర్ 29 లను పునర్ సమీక్షించాలని, రాజ్యాంగ విరుద్ధంగా జీవో నెంబర్ 99 రోస్టర్ విధానాన్ని పునర్ సమీక్షించాలని కోరుతూ ఈనెల 26న జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంటు స్ట్రీట్, జంతర్ మంతర్ వద్ద జరగనున్న రాజ్యాంగ హక్కుల సాధన సభకు జిల్లాలోని మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించి సమన్వయ కమిటీని నియమించారు.ఈ కమిటీకి కన్వీనర్లుగా శనగ ప్రభాకర్, దారా చిరంజీవి, సభ్యులుగా ఏడెల్లి గణపతి,జెట్టి మోహన్, మద్దేటి జయ, పుట్టి శ్రీను లను నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెళ్ల గణపతి, జిల్లా నాయకులు జెట్టి మోహన్, దారా చిరంజీవి, మద్దేటి జయ,పుట్టి శ్రీను, చర్ల మండల అధ్యక్షులు తోటమళ్ళ గోపాలరావు, ఇల్లందు మండల అధ్యక్షులు గుర్రం బిక్షపతి, జిల్లా యూత్ నాయకులు వాసుమల్ల గౌతం,గొర్రుముచ్చు సుధాకర్, చెట్టి కమలాకర్, గుర్రం చెన్నయ్య, గోలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కష్టాలను తీర్చడమే ఈ ఎల్ వి ఫౌండేషన్ లక్ష్యం

- గంజాయి కి బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని
- గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టిస్తే పదివేల రూపాయల బహుమతి
- ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్







**సంస్థాన్ నారాయణపూర్, నవంబర్ 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జైహింద్ ఫంక్షన్ హాల్ లో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసే క్రమంలో ముందుగా స్థానిక చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తరువాత సమావేశం వద్దకు చేరుకున్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేసినటువంటి యువత, ఫౌండేషన్ సభ్యులు ఘనంగా ఇ ఎల్ వి భాస్కర్ కు ఘన స్వాగతం పలికి వేదిక మీదకు ఆహ్వానించారు. ఆత్మీయ సమ్మేళన ఉద్దేశించి ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా. ఇ ఎల్ వి భాస్కర్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజల కోసం తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేపట్టబోతున్నామని తెలిపారు. యువత తమ కాళ్లపై తమ నిలబడే విధంగా స్వయం ఉపాధిలో రాణించేందుకు చేయూతనిస్తానన్నారు. విద్య, వైద్యం ,ఉపాధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని. మరి ముఖ్యంగా వైద్య విషయంలో కూడా పూర్తిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ముఖ్యంగా నేటి సమాజంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గంజాయి కి బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టిస్తే పదివేల రూపాయల బహుమతి అందజేస్తానని అన్నారు. మహిళలు స్వయం ఉపాధిలో రాణించేందుకు అవసరమైన శిక్షణ, కుట్టు మిషన్ల ద్వారా జీవనోపాధి కల్పించి ఆర్థికంగా వారి కుటుంబాలు బలపడేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని గట్టుప్పల్ మండలంలో గోవుల సంరక్షణ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. పేద ప్రజల ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన సహాయం నిరంతరం అందిస్తానని అన్నారు. ఇ ఎల్ వి ఫౌండేషన్ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు, యువత, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కోతుల సమస్య నుండి గ్రామస్తులను కాపాడండి

ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కు వినతి.

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జైహింద్ ఫంక్షన్ హాల్ లో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ యువతతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఇ ఎల్ వి భాస్కర్ ని, గ్రామానికి చెందిన బీసీ మేధావుల సంఘం రాష్ట్ర నాయకులు శికిలమెట్ల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా విద్య, వైద్యం, ఉపాధి అనే అంశం మీద అనేక రోజులుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇ ఎల్ వి ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ చైర్మన్ భాస్కర్ కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన అనంతరం.. నారాయణపురం మండల కేంద్రంలో గత కొంతకాలంగా కోతుల బెడద వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిల్లలు ,మహిళలు, వికలాంగులు, వృద్ధులు, బయట తిరిగే పరిస్థితులు లేవని, కోతులు గుంపులు గుంపులుగా ఇండ్ల మీదకు చొరబడి గ్రామస్తులపై దాడులు సైతం చేస్తున్న విషయాన్ని వారు వివరించి. ఇ ఎల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోతులను పట్టించి అటవీ ప్రాంతంలో వదిలివేయాలని గ్రామస్తుల పక్షాన విజ్ఞప్తి చేస్తూ, ఎన్నో సామాజిక సేవా



కార్యక్రమాలు నిర్వహిస్తున్న మీరు మంచి మనసుతో ఇట్టి విజ్ఞప్తిని స్వీకరించి మా గ్రామ ప్రజలను కోతుల బెడద నుంచి కాపాడుతారని విశ్వసిస్తూ మనవి చేయడం జరిగింది. ఇ ఎల్ వి భాస్కర్ సానుకూలంగా స్పందించి ఇట్టి తీవ్రమైన సమస్యను సంబంధిత అటవీశాఖ అధికారులతో మాట్లాడి ఇ ఎల్ వి బాస్కర్ ఫౌండేషన్ సంయుక్తంగా కోతులను పట్టించి,వాటిని దట్టమైన అటవీ ప్రాంతంలో వదిలేసి త్వరలోనే మీ సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని కోతుల సమస్యలను ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డా.ఇ ఎల్.వి భాస్కర్ దృష్టికి తీసుకెళ్ళి, కోతుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నందుకు గ్రామస్తులు శికిలమెట్ల వెంకటేశ్వర్ల ను అభినందిస్తూ సోషల్ మీడియాలో ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# పిసిసి అధ్యక్షుడి వ్యాఖ్యలు అర్థరహితం

బిఆర్ఎస్ పార్టీతో బిజెపి ఏనాడైన జతకట్టిందా?

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో కూడా ఓట్ చోరీ జరిగిందని బిఆర్ఎస్ హాయంలో లక్షల ఓట్లు తొలగించారని దానికి తోడుగా బీజేపీ ఎన్నికల ప్రభావితం చేసిందని ఎన్నికల సంఘాన్ని గుప్పిట్లో ఉంచుకొని బిజెపి ఓట్ల అవకతవకలకు పాల్పడుతుందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు అర్ధ రహితమని హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. గతంలో బిజెపి సహకారంతోనే టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందని పీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను మద్రిపెల్లి సత్యమ్ తోసిపుచ్చారు. భారతీయ జనతా పార్టీ చిన్న రాష్ట్రాలకు అనుకూలమని ఏజెండాలో చేర్చినప్పుడే భారతీయ జనతా పార్టీని ఎదగకుండా ఆపాలని కుట్రలు పన్ని కాంగ్రెస్ బి ఆర్ ఎస్ 2004 నుండి మొదలుకొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావము వరకు బి ఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకొని కేంద్రంలో రాష్ట్రంలో అధికారాన్ని పంచుకున్న మాట వాస్తవం కదా అని ప్రశ్నించారు.తరువాత 2009 ఎన్నికల్లో మహాకూటమి పేరుతో కాంగ్రెస్,కమ్యూనిస్టు, టిడిపితో సహా తోక పార్టీలన్నీ కలిసి పొత్తు పెట్టుకున్న విషయాన్ని పిసిసి అధ్యక్షుడు గుర్తు చేసుకోవాలని అన్నారు.మొన్న రాహుల్ గాంధీ ఆరోపించిన ఓట్ చోరీ విషయంలో హర్యానాలో కాంగ్రెస్ కి అధికంగా ఓట్లు వచ్చాయని మూలాన సెగ్మెంట్ దకోలా గ్రామంలో బ్రెజిలియన్



మోసక్ కు 223 ఓట్లు ఉన్నాయని చెప్పిన రాహుల్ 2024 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కంటే కాంగ్రెస్ పార్టీకి 392 ఓట్లు అధికంగా వచ్చిన విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు భావ సారూప్యత లేని పార్టీలని కాంగ్రెస్ బిఆర్ఎస్ మాత్రమే భావ సారూప్యత కలిగిన పార్టీలని అందుకే బిఆర్ఎస్ ప్రభుత్వం లోకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వలస పక్షులు లాగా పార్టీలు మారుతున్నారని ఓటుకు నోటు కేసులో బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డిని కాపాడారని ఇప్పుడు ఫోన్ టాపింగ్ కేసులో బిఆర్ఎస్ నేతలను కాపాడుతున్నారని విమర్శించారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి షేర్ అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యర్థాలు నిలయంగా నాగులమ్మ చెరువు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో 16 సంవత్సరాల తర్వాత నాంపల్లి మండల కేంద్రంలోని నాగుల చెరువు నిండా నిండింది. చెరువు నిండక ముందు నుంచి చెరువులో ప్లాస్టిక్, చికెన్ వ్యర్థాలు, మృతి చెందిన జంతువుల కళేబరాలను వేయడంతో వర్షాలు రావడంతో ఒక్కసారిగా చెరువులో నీరు నిండా నిల్వ ఉండడంతో వ్యర్థాలన్నీ నీటిలో కరిగి దుర్వాసన రావడంతో ఇబ్బందికరంగా మరి ప్రజలు అనారోగ్యాలకు గురి కావాల్సి వస్తుంది. చెరువు నిండకముందు పందులకు నివాసంగా మారియుండేది. వర్షాలకు ఒక్కసారిగా నిండిన నాగులమ్మ చెరువు ప్రధాన రహదారికి ఆనుకొని ఉండడంతో రోడ్డుపై వెళ్ళే వారికి చెరువులో చెడు వ్యర్థాల



దుర్వాసనతో ఇబ్బందికి గురవుతున్నారు. చెరువులో వ్యర్థాలు, పార వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.



## ఘనంగా క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రిక అధినేత మాకం గంగాధర్ నేత జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలియజేసిన క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ పంతం వెంకటేశ్వర్లు

**కూకట్ పల్లి, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్) :** క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రిక అధినేత, సిఎండి మాకం గంగాధర్ నేత జన్మదిన వేడుకలు గాజులరామారం డివిజన్ పరిధిలోని శుభమస్తు బంకెట్ హాల్ లో క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రిక రిపోర్టర్ పంతం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా పంతం వెంకటేశ్వర్లు ఆయనను కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజాపక్ష జర్నలిజం పథంలో నిరంతర యోధుడిగా నిలవాలని, మీ కలం ఎప్పటికీ కదిలే కత్తిలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్, రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్ విజయం ఖాయం

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్

**గండిపేట(క్రైం మిర్రర్):** జూబ్లీహిల్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిల ఆదేశాల మేరకు సోమాజిగూడ డివిజన్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లి ఓటర్లనుకలుసుకోని కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు. అనంతరం రోడ్‌షో ప్రచారంలో భాగంగా ఓటర్ దేవుళ్లను కరపత్రాలు పంచుతూ కారు గుర్తుపై ఓటు వేసి సునీతమ్మని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండకడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటుద్దామని పిలుపునిచ్చారు. మాగంటి సునీతగోపినాథ్‌ని గెలిపిద్దాం... కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుద్దాం అంటూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాముయాదవ్, కొంపల్లి జగదీష్ నేత, ఈర్లపల్లి ప్రవీణ్, గంజి రాజు నేత, జె.సునీల్, సరితమహేష్ నేత, ప్రదీప్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రీ ప్రైమరీ, పిఎం శ్రీ, NEP తక్షణమే ఉపసంహరించుకోవాలి

- ప్రభుత్వాల హామీలు, సుప్రీంకోర్టు తీర్పులు గ్రాట్యుటీ, పర్మినెంట్ అమలు చేయాలి.
- జగిత్యాల అంగన్వాడీ జిల్లా మహాసభ లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి






**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాల ద్వారా ఐసిడిఎస్ ను క్రమంగా నిర్వీర్యం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని అంగన్వాడీ యూనియన్ (%జ×ుఖ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లి ఈరోజు అంగన్వాడీ యూనియన్ జగిత్యాల జిల్లా 3వ మహాసభ జిల్లా కేంద్రంలోని %బా+% గార్డెన్ లో జిల్లా అధ్యక్షురాలు ఎ.రజిత అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర బిజెపి నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చింది. ఇది అమలు జరిగితే ఐసిడిఎస్ స్వతంత్రంగా ఉండదు. ఐసిడిఎస్లో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. ఐసిడిఎస్ మూతపడే పరిస్థితికి దారితీస్తుంది. అందుకే ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నాం అని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది. కానీ ఈ అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోతున్నది. అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. ఐసిడిఎస్ కు వ్యతిరేకంగా అత్యంత దుర్మార్గంగా కేంద్రం చేసిన నిర్ణయాలను రాష్ట్రంలో అమలు చేయాలని చూడటం అన్యాయం. ఈ చర్యలు రాష్ట్రంలో ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తాయి. పేద ప్రజలకు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు తీవ్రమైన నష్టం కల్గిస్తాయి. ఐసిడిఎస్ వ్యతిరేక విధానాల అమలు రాష్ట్రంలో వెంటనే ఆపాలని, ఎన్ఇపి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు గత, ప్రస్తుత ప్రభుత్వాల హామీలు, కోర్టు తీర్పులు గ్రాట్యుటీ పర్మినెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. %జ×ుఖ% రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూలి కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ప్రైవేటీకరణలో భాగంగా పిఎం శ్రీ, మొబైల్ అంగన్వాడీ సెంటర్స్, నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చింది. వీటి అమలులపిఎం శ్రీ పథకాన్ని 28 జిల్లాల్లో 58 కేంద్రాలను ఫేస్-1 క్రింద ప్రారంభిస్తామని విద్యా శాఖ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రీ ప్రైమరీ విద్య వీటినే బాటవాటికా కేంద్రాలని కూడా అంటారు. ఈ పథకం 4 సం.ఎలు ఉంటుందని, ఈ కేంద్రాలు 3-6 సం.ఎల పిల్లలతో నర్సరీ విద్యను ప్రారంభిస్తామని చెప్తున్నారు. ఈ కేంద్రాలకు కొంత బడ్జెట్ను కూడా నిర్ణయం చేశారు. ఇప్పటికే ఈ పిల్లల కోసం 50 సం?ల నుండి అంగన్వాడీ కేంద్రాలు ప్రీ స్కూల్ విద్యనందిస్తున్నాయి. అదనపు, ఆన్లైన్ పనులు తగ్గించి, ఐసిడిఎస్కు బడ్జెట్ పెంచి అన్ని సౌకర్యాలు కల్పించి అంగన్వాడీ కేంద్రాలనే నర్సరీ కేంద్రాలుగా మార్చాలని అంగన్వాడీ ఉద్యోగులు అనేక సం.ఎల నుండి కోరుతున్నారు. ప్రభుత్వం ఈ అంశాలను పట్టించుకోకుండా పోటీ కేంద్రాలను పెడుతున్నాదంటే ఐసిడిఎస్ను నిర్వీర్యం చేయడం తప్ప మరొకటి కాదు.మొబైల్ అంగన్వాడీ సెంటర్ పేరుతో ఒక వెహికల్ ద్వారా ఫుడ్ పంపిణీ టిహెచ్ఆర్ విధానాన్ని అమలు చేయాలని చూస్తున్నారు. ఇది అమలైతే అంగన్వాడీ కేంద్రం టీచర్, హెల్పర్ అవసరం లేదని ప్రభుత్వం చెప్పకనే చెప్తున్నది. వచ్చే విద్యా సంవత్సరం జూన్ నుండి ఎన్ఇపి అమలు చేసి 3-6సం?ల పిల్లలను విద్యాశాఖలో విలీనం చేసి, ఐసిడిఎస్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయాలని చూస్తున్నది. పేద ప్రజలకు, అంగన్వాడీ ఉద్యోగులకు నష్టం కల్గించే ఈ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.జ్యోతి మాట్లాడుతూలి ఐసిడిఎస్తో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. 24 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందపర్చిన హామీలను కూడా అమలు చేయడం లేదు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతూ కొత్త జీఓ ఇస్తామని స్వయంగా ఐసిడిఎస్ మంత్రి గారే అనేకసార్లు వాగ్దానం చేశారు. కానీ నేటికీ కొత్త జీఓ ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే హడావిడిగా మినీ టీచర్స్ను మెయిన్ టీచర్స్గా గుర్తిస్తూ సంతకం చేశారు.అనేక సమస్యలతో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ రాష్ట్ర వ్యాప్తంగా సతమతమవుతున్నారు.ఐసిడిఎస్తో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టాలంటే పోరాటం తప్ప మరో మార్గం లేదని తెలిపారు.అంగన్వాడీ యూనియన్ నూతన జిల్లా కమిటీ ని %జ×ుఖ% రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ప్రకటించారు.జిల్లా గౌరవ అధ్యక్షులు గా కోమటి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు గా ఎ.రజిత, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుగ్గిల స్వప్న, కోశాధికారిగా వి.లక్ష్మీ, ఉపాధ్యక్షులు గా పి.జయప్రద,ఎ.సూజత, ఆదిలక్ష్మి,సహాయ కార్యదర్శులు గా కె.సూరేఖ,వాసం జ్యోతి, డి.సమ్మక్క లతో పాటు 18 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.ఈకార్యక్రమంలో %జ×ుఖ% జగిత్యాల జిల్లా, అధ్యక్ష, కార్యదర్శి లు ఇందూరి సులోచన కోమటి చంద్రశేఖర్, జిల్లా నాయకులు వి.వెంకటచారి,జంగిలి ఎల్లయ్య, కుంచం శంకర్,యూనియన్ జిల్లా కార్యదర్శి స్వప్న, జయప్రద, స్వప్న,సరిత,మరియ,మణెమ్మ,గంగా జమున, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పర్‌పల్లి నుంచి కాళీమందిర్ వరకు అయ్యప్ప స్వాముల పాదయాత్ర



## అమ్మవారిని దర్శించుకున్న స్వాములు

**గండిపేట(క్రైం మిర్రర్):** అయ్యప్ప స్వామి కరుణకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఉప్పర్‌పల్లి హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి స్వాములు కోరుకున్నారు. సేవా సమితి స్వాములు ఉప్పర్‌పల్లి నుంచి కాళీమందిర్ పాదయాత్ర చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారు దీవెనలు చల్లగా ఉండాలలని స్వాములు కోరుకున్నారు.

# నోరు అదుపులో పెట్టకపోతే తాటతీసాం

- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ ప్రెసిడెంట్ గోదా పాండుయాదవ
- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిపై అనుచిత వాఖ్యను ఖండించిన బీజేపీ శ్రేణులు

**గండిపేట(క్రైం మిర్రర్):** నోరు అదుపులో పెట్టకపోతే తాటతీస్తాం, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు గోదా పాండుయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిపై అనుచిత వాక్యాలు చేసిన బీఆర్ఎస్ పార్టీ తొత్తులపై డివిజన్ నాయకులు ఆగ్రహం తెలిపారు. మొన్న కార్తీక్‌రెడ్డి మాట్లాడింది చూస్తే మరి అదే విధంగా వెంకటేష్ మాట్లాడింది చూస్తే అర్థం అవుతుంది మీకు మీ పార్టీ నాయకులకు ఎంత సంస్కారం ఉందో అన్నారు. మీ భాషా మీ సంస్కారం చూసే ప్రజలు మీ ప్రభుత్వాన్ని బొంద పెట్టారన్నారు. మొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడింది చూడండి ఎంత గౌరవంగా మాట్లాడారో మీ కార్తీక్‌రెడ్డి ఏమో ఎంపీని ఎం పీకిన్నావ్ అంటాడు నువ్వు ఏమో మా కార్పొరేటర్‌ను బచ్చ అంటావ్ ఇదే నా మీ సంస్కారం అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ ఆలా మాట్లాడినందుకే ప్రజలు మీకు ఈ గతి పట్టించారని మర్చిపోకండి అన్నారు. కార్పొరేటర్ బచ్చ అంటున్నావ్ కదా ఎప్పుడు వచ్చిండు అని కాదు బుల్లెట్ దిగిందా లేదా అనేది చూసుకోవాలన్నారు. వెంకటేష్ నీ స్థాయి శ్రీనివాస్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాదు గుర్తుపెట్టుకో అన్నారు. శ్రీనివాస్‌రెడ్డిని నువ్వు అనే బచ్చనే 10 సంవత్సరాల్లో నాలుగు ఎలక్షన్‌లలో కోట్లాడి రెండుసార్లు కార్పొరేటర్ గెలిచి ఈ రోజు ప్రాంతానికి ఎంతో అభివృద్ధి చేసిన వ్యక్తి అన్నారు. మొన్న కూడా బీజేపీ లాంటి అతిపెద్ద నేషనల్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. నువ్వు శ్రీశైలంరెడ్డి అన్నా రాజకీయం గురించి మాట్లాడే స్థాయి నీది అసలే కాదు బిడ్డ. శ్రీశైలం అన్నా రాజకీయం చేసినప్పుడు నువ్వు ఒక్క బచ్చగనివి అని మర్చిపోకు అన్నారు. వాస్తవాలు తెలిస్తే తట్టుకోలేవు మొన్నటి దాకా ప్రకాష్‌గౌడ్ కింద బానిస బతుకు బాధకిన్నావ్ ఆయన నిన్ను నీ బస్తీలో ఉన్న కొంత మందికి పక్కన పెట్టుకుంటే ఉన్న ఓట్లు పోతున్నాయి అని నిన్ను పక్కకి తంతే నువ్వు ఇదే కార్పొరేటర్ దగ్గరకి బీజేపీలో చేరే ప్రయత్నం చేస్తే మేము నిన్ను దెక్కకపోతే నువ్వుపోయి కార్తీక్‌రెడ్డినీ పట్టుకున్నావు అని అందరికి తెలుసు అన్నారు. నీ పార్టీలో నీ నిన్ను అధ్యక్షులుగా ఎవ్వడు దెక్కలేదు నువ్వా ఎంత ట్రై చేసిన కార్పొరేటర్ మీద ఏదో మాట్లాడితే నువ్వు ఏదో అయ్యిపోతావు అని కల్లలు కంటున్నావన్నారు. అది సాధ్యం కాదు అని గుర్తుపెట్టుకో మరోసారి మాట్లాడినప్పుడు బిడ్డ జాగ్రత్తగా మాట్లాడు లేకపోతే నీ చరిత్ర మొత్తం బయటపెడ్తాం అన్నారు. తస్మాత్ జాగ్రత్త అదే విధంగా నీ స్థాయి మా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి గురించి విమర్శించే స్థాయి మాట్లాడే స్థాయి నీది కాదు అన్నారు. మరోసారి ఎంపీ, కార్పొరేటర్‌పై విమర్శిస్తే డివిజన్ ప్రజల ఆగ్రహానికి ఆహుతి కావాల్సి వస్తుందని తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, మన్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కిరణ్, మధుసూధన్‌రెడ్డి, ఎల్.వి.రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

